# గొప్ప మనసు



* శ్రీమతి పోతుకూచి కనకదుర్గ *

'ఆగు' సింహగర్జనలా పలికింది గోపాలరావు కంఠం. అదిరిపడి, అడుగు వెనక్కి వేసింది కాత్యాయిని. హడలిపోయిన పిల్లలు, తల్లి వెనక చేరారు.

'తమ్ముడూ, గోపాలం, నువ్వు తప్ప ఈ పరిస్థితిలో, నన్ను ఆదుకునేవాళ్ళు మాత్రం ఎవరు? నిన్ను అన్యాయంగా వెళ్ళగొట్టిన పాప ఫలితం, అనుభవిస్తున్నాను. ఆడదానికి ఈ వైధవ్యం తీరని శాపం; ఇప్పుడు నువ్వే దిక్కు, కనీసం ఈ పిల్లలకోసమయినా నువ్వు ఆశ్రయమివ్వాలి.' అంటూ కన్నీరు మున్నీరుగా విలపించసాగింది, కాత్యాయిని.

కొంచెమయినా చలించని గోపాలరావు, 'లాభం లేదు. నావద్ద నీ కేమాత్రం ఆశ్రయం లభించదు. నీవన్న మాటలతో మన రక్త సంబంధం ఎప్పుడో తెగిపోయింది. అది తెగేదాకా తెంపినదానివి నువ్వే; నాకూ నలుగురు పిల్లలు ఉన్నారు. అప్పుడు నీ కంటికి కనబడని తమ్ముడు ఇప్పుడు, కనపడుతున్నాడా? ప్రతీకార వాంఛ అతనిలో బుసలుకొట్టింది. గతం కళ్లముందు నిలిచింది.

* * * *

రఘునాథంగారికి కాత్యాయిని, గోపాలరావు, ఇద్దరే పిల్లలు. భార్య, గోపాలరావు చిన్నతనంలోనే పోయింది. మరల వివాహం చేసుకోనకుండా పిల్లలిద్దరినీ కంటికి రెప్పలా కాపాడి పెంచి పెద్దచేశారు. పెళ్ళీడు కొచ్చిన కాత్యాయినికి మంచి సంబంధం చూసి వివాహం చేశారు. ఫలితం ఆమె కలవారి ఇంటికోడలు. ఒక బాధ్యత తీరిందని మురిసిపోయారు రఘునాథంగారు.

ఒక్కగా నొక్క కొడుకైన గోపాలరావుని, ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశపెట్టారు. ఇంజనీరింగ్ కోర్సు చదివించడం ఆర్థికంగా తమకు ఇబ్బంది అయినా, కొడుక్కి చదువులో ఉన్న పట్టుదల, చురుకుదనం చూచి వెనుకాడలేదు. తమకు ఉన్న కొద్దిపొలము అమ్మి ఖర్చు చేశారు కొడుకు చదువు నిమిత్తం......

రెండు సంవత్సరములు జరిగిపోయాయి.

రఘునాథంగారికి ఉన్నట్టుండి ఒక రోజున గుండె జబ్బు వచ్చింది. చాలా బలహీనమయి కోలుకోనడం కష్టమయింది. ఆయన కన్నీటితో కొడుకు తల నిమురుతూ,... 'నేను ఎక్కువకాలం బ్రతకను. నీ చదువు ఎలా పూర్తి అవుతుంది అదే నా బెంగ అంతా' అని వాపోయేరు.

'ఏమిటినాన్నా, మీరూ మరి అలా దిగులు పడతారు. మీకు తప్పకుండా నయమవుతుంది' అనే వాడు అనునయంగా......

తండ్రిని చూడటానికి వచ్చిన కాత్యాయిని, 'అదేమిటి? నాన్నా, మేమంతా లేమా: తమ్ముడి చదువుకే మాత్రం లోటుగాని అటంకంగాని కలగనివ్వను.'

'చాలు తల్లీ నాకామాట చాలు. ఇంక నేను నిశ్చింతగా వెళ్ళిపోతాను'...అని నిట్టూర్చారు. ఆ తరువాత నెల తిరగ ముందే పరలోక గతులయ్యారు, రఘునాథం గారు.

ఊళ్ళోనే అత్తవారిల్లు అవడంవల్ల కాత్యాయిని తమ్ముణ్ణి తమయింటనే ఉంచుకున్నది. ఒక సంవత్సరం గోపాలరావు చదువు ఎటువంటి ఆటంకము లేకుండా జరిగిపోయింది. ఆఖరి సంవత్సరములో ఉండగా,...... తమ్ముడు అనీ అయినా ఆలోచించకుండా చీటికి మాటికి విసుక్కునేది. మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పెరిగిన కాత్యాయినికి, ఒక్కసారి ఆస్థిపరురాలు అయ్యేసరికి, ఐశ్వర్యముతో పాటు అహంకారము తోడయింది. గోపాలరావు కాలేజీనుంచి ఆలస్యంగా వచ్చినా, స్నేహితులతో పార్కుకు వెళ్ళినా...ఎప్పుడయినా ఒక్కసారి సినిమాకి వెళ్ళినా...తూలనాడేది.

ఇలా మాట్లాడుతున్న తన అక్కను చూస్తే గోపాలరావుకు అసహ్యం కలిగేది. ఆ మాటలు తన హృదయానికి సూటిగా తగినవి.

'అక్కా నాకామాత్రం బాధ్యత తెలుసు. ఈరోజు కాలేజీలో మీటింగ్ అయ్యింది. ఆ తరువాత పార్కుకు వెళ్ళాను తప్పా?'

'తప్పా? అని ఎదురుగా ప్రశ్న వేసేంత వాడివయ్యావన్నమాట: నువ్వు అనవసరంగా డబ్బు దుబారా చేస్తున్నావు. ఇదంతా ఎవరి ఆర్జన అనుకున్నావ్. నాన్నకిచ్చినమాట నిలబెట్టాలని తాపత్రయ పడుతున్నాను కాని, ఎందుకులే' అంటూ ముఖం చాటుచేసుకుని వెళ్ళిపోయింది.

'కానీ! ఏమిటి అక్క ఉద్దేశ్యం?' గోపాలరావు ఆలోచనలో పడ్డాడు. కాత్యాయిని అన్న చివరి మాటలు, బాగా పనిచేశాయి. గోపాలరావు అక్కగారి ఇల్లు విడిచి......తన స్నేహితుని గదిలో ఉండి సంవత్సరం పూర్తిచేశాడు.

గోపాలరావు అదృష్టం బావుండి...జూనియర్ ఇంజనీరుగా,... వేరే ఊళ్లో ఉద్యోగం వచ్చింది.

ఆ డిపార్టుమెంటులో పనిచేస్తున్న అసిస్టెంటు ఇంజనీరుగారైన రాఘవరావుగారు, గోపాలరావుని చూడటం తటస్థపడింది. అతని మంచితనం ఆయన్ను ఆకర్షించింది. అతని వివరాలు సేకరించి ఒకరోజు ఆయన తమ యింటికి ఆహ్వానించారు. అతిథి సత్కారము అయినతరువాత గోపాలరావు వెళ్ళిపోయాడు.

రాఘవరావుగారు, తన కుమార్తె సుమతిని పిల్చి;... 'తల్లీ గోపాలరావు నీకు నచ్చాడా'? అని అడిగేరు. తండ్రి తనను ఒక్కసారిగా అలా అడిగేసరికి మొదట ఆశ్చర్యపోయినా తరువాత తేరుకుని,...

'ఆయనకేం నాన్నా బాగానే ఉన్నారు. ఏం అలా అడిగేరు.'? అంది సుమతీ ఏమీ ఎరగనట్లు ముఖంపెట్టి,..

'ఏం లేదమ్మా...ఎదిగిన ఆడపిల్ల ఇంట్లో ఉంటే తండ్రి ఆరాటం నీకు తెలియదా తల్లీ ...రేపు గోపాలరావుని ఏ సంగతీ అడిగి సంబంధం ఖాయం చేస్తాను.' అన్నారు తేలిగ్గా ఊపిరిపీలుస్తూ,......

సిగ్గుతో ముడుచుకుపోయిన సుమతి లోపలకు వెళ్ళిపోయింది. ఆ మరునాడే గోపాలరావుని అడిగేరు రాఘవరావుగారు.

వివాహం విషయమై;అనుమతికి ఇష్టమయితే తన కభ్యంతరం ఏమీలేదన్నాడు.సమస్య ఇంత తేలిగ్గా పరిష్కారమయినందుకు, రాఘవరావుగారు చాలా సంతోషించారు.


సుమతి బి. ఎ. ప్యాసయింది. తెల్లగా, సన్నగా పొడుగ్గా ఉంటుంది. కళ్లు, ముక్కు, చిన్నవి అయినా ఆమె కోలముఖాన్ని అప్సరసని తలదన్నే అందం లేకపోయినా, ఆకర్షణీయంగా ఉంటుంది. సుగుణాలరాశి అయిన ఆమెను చేసుకోవడం తన అదృష్టంగానే భావించాడు గోపాలరావు.

పెళ్లి చాలా నిరాడంబరంగా జరిగిపోయింది. ఊళ్లోనే ఇల్లు అద్దెకు తీసుకుని కాపరం పెట్టాడు గోపాలరావు.

వారి సంసారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా సాగిపోతోంది. ఈ మధ్యకాలంలో కాత్యాయిని తమ్ముడి జాడ ఏమీ కనుక్కోలేదు.

ఒకసారి గోపాలరావు సుమతిని తీసుకుని వెళ్లేడు.

ఎదురుగా వచ్చిన కాత్యాయిని, తనకు తెలియకుండా తమ్ముడు వివాహం చేసుకున్నాడని......తనకు ఆడపడుచు లాంఛనాలు ఏమీ లేవని...నీ అక్క బ్రతికి ఉన్న సంగతే మర్చిపోయావని...నువ్వు నీకు అక్క లేదనుకుని వివాహం చేసుకున్నావు. అటువంటప్పుడు_

WISH YOU HAPPY DEEPAVALI
SOLVE YOUR WATER PROBLEM
With
'SSF' DOMESTIC PUMPSETS

Specialists in Producing
Single phase monoblocs,
Single phase Motors,
Jet pumpsets.
*Manufacturers :*
SREE SRINIVASA FOUNDRY
Ammankulam Road.
P. N. Palayam, COIMBATORE-18
Phone : 31701

ఛాంపియన్ బనియన్లు
♦ చిరకాల మన్నిక ♦ తక్కువ ధర
♦ చక్కని అల్లిక ♦ శ్రేష్టమైన రకం
వగైరాలకు ప్రసిద్ధి చెందినది. రెండుఎద్దుల నకలీ సరకు చూచి మోసపోవద్దు.

R



CHAMPION
BANIANS.
LASTS LONGER!
LOOKS BETTER!
STAYS FRESHER!!

CHAMPION KNITTING CO.
P. B. No. 256
COLLEGE ROAD :: TIRUPUR-2

'నువ్వు నాకు తమ్ముడివి కాదు. వెళ్లు తక్షణం వెళ్లు నాకంటికి కనిపించకు' అంటూ......ఏదో చెప్పబోతున్న తమ్ముణ్ణి-

'నాకేమీ చెప్పనక్కరలేదు. దయచేసి ఇక్కణ్ణుంచి ఫో,' విసుగ్గా లోనికి పోయింది. శిలాప్రతిమలయ్యారు సుమతి, గోపాలరావులు. పది సంవత్సరాలు గడిచాయి.

కాత్యాయిని భర్తకు, తాగుడు, పేకాటలాంటి వ్యసనాలు, ఎక్కువయి హఠాత్తుగా మరణించాడు. భర్తవ్యసనాలకు, వారి ఆస్తి హారతి కర్పూరంలా హరించుకు పోయింది. అప్పులు మిగిలాయి. అప్పటికి కాత్యానికి ముగ్గురు పిల్లలు. ఆ ముగ్గురూ ఆడపిల్లలు అవడం ఆమె దురదృష్టం. ఇల్లు తప్పితే ఆధారంలేదు. ఒంటరిగా ఉన్న కాత్యాయినిని అప్పులవాళ్ళు పీడించసాగారు. ఒక పెద్దమనిషిద్వారా ఇల్లు అమ్మించి అప్పులు తీర్చి...మిగిలిగిన డబ్బుతో...ఒంటరిగా ఆడపిల్లలతో ఉండడం క్షేమకరం కాదని...ఏమయినా అననీ అని గత్యంతరం లేక పుట్టిల్లు చేరింది.

'తమ్ముడూ, నీ యింట్లో వంటమనిషిగా ఉంటానురా.' నీరసంగా పలికింది కాత్యాయిని కంఠం.

గతం అంతా తలపోస్తున్న గోపాలరావుని, ఆమె మాటలు కదలించలేదు.

'ఏమండీ, ఓసారిలా వస్తారా.' అన్న భార్యపిలుపు లోనికి వెళ్ళేడు.

'ఏం, సుమతీ, పిలిచావు?'

'అబ్బే మరేం లేదు. తోటస్త్రీ ఆపదలో ఉంది. ఆశ్రయం కోరుతోంది. కాదనండి; తోడబుట్టిన వాళ్ళ మధ్య వైరం మంచిదికాదు'

'నాకంతా తెలుసు. నువ్వీ విషయంలో ఏమీ కల్పించుకోకు సుమతీ!'

అంటూ విసురుగా వచ్చిన గోపాలరావుకి తల్లీ కూతుళ్ళ సంభాషణ వినిపించింది. చిన్నపిల్ల 'అమ్మా, మామయ్య మనల్ని ఇక్కడవద్దంటే ఏం చేద్దామే?' అంది.

ఆ మాటలకు పెద్దపిల్ల, 'గోదావరి ఉందిగా! దాంట్లో దూకుదాం' అంది.

'పాపా' అంటూ కాత్యాయిని పిల్లనోరు మూసింది. ఇవేమీ అర్థంకాని పసిపిల్ల కేరింతలు కొడ్తోంది. ఆ దృశ్యం చూచిన గోపాలరావు మనసు ఆర్ద్రమయింది. అతనిలో ప్రతీకార వాంఛ చల్లారిపోయింది. ఆ చిన్నారి పాపలను దగ్గరకు తీసుకున్నాడు. 'పాపలూ, మీ రెక్కడకూ పోవద్దు' అంటున్న తమ్ముడి 'గొప్పమనసుకి' జోహారు అర్పించింది కాత్యాయిని.